# పత్రికా ప్రకటన

**తేది:09.08.2021**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో కేంద్ర ప్రభుత్వం, యుజిసి, ఏపిఎస్‌సిహెచ్‌ఈ వారి ఆదేశాల మేరకు సోమవారం శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియంలో స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా **"ఆజాదీ కా అమృత్ మహోత్సవ్"** కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు జాతీయ గీతాలాపన (రాష్ట్ర గాన్) చేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు ప్రసంగిస్తూ... ఎంతో మంది త్యాగధనులు ఏమీ ఆశించకుండా కృషి చేయడం వలన మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. మన జాతిపిత అయిన మహాత్మాగాంధిని మనం ప్రతి రోజూ స్మరించుకుంటూ ఇంకా స్వాతంత్ర్య సిద్ధికి తమ జీవితాలను, ప్రాణాలను అర్పించిన వారందరినీ ఈ 75 సంవత్సరాల వేడుకల్లో గుర్తుకు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల్లో లాల్, బాల్, పాల్ లాంటి పేర్లు మనకు ప్రతి రోజూ మన నాలుకలపైన నాట్యమాడుతూనే ఉంటాయన్నారు. తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల్లో అల్లూరి సీతారామరాజు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, టంగుటూరి ప్రకాశం వంటి వారితో పాటు సాహిత్య రంగంలో ప్రముఖులైన చిలకమర్తి, సంఘసంస్కర్తల్లో కందుకూరి వారిని ప్రాత:స్మరణీయులుగా విద్యార్థులకు గుర్తు చేయాలన్నారు.

ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి మనం సాధించిన ఈ స్వాతంత్ర్య ఫలాలు ప్రతి మనిషికి చేరాలనే దృక్పథంతో రచనలు చేసిన గురజాడ, కృష్ణశాస్త్రి, చిలకమర్తి వంటి ప్రముఖులను ఈ సందర్భంగా స్మరించుకోవాలని అన్నారు. ఝాన్సీ లక్ష్మీభాయి, రుద్రమదేవి లాంటి మహిళా మనులు కూడా స్వాతంత్ర్య సిద్ధికి కృషి చేశారని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య సిహెచ్.ఎ.రాజేంద్రప్రసాద్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య అక్యుటర్ బాబు, వర్శిటీ ఏక్‌భారత్ శ్రేష్ఠ్ భారత్ నోడల్ ఆఫీసర్ డా.ఆర్.యశోద, పీఠాధిపతులు, శాఖాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**




DRAVIDIAN



